# దేవుడే మానవుడిగా మారినాడా?

రచయిత


## డాక్టర్ ఎ. బి. ఫిలిప్స్

**(PhD Theology, University of Wales, U.K.)**


అనువాదం


## ముహమ్మద్ కరీముల్లాహ్

teluguwebmaster@gmail.com

**1427ه**
**[3285]**

First Edition, 1427/2006

© Copyright
All rights reserved for the author. This book may be reproduced for charitable purposes only.

We would like to express our sincere appreciation to those who contributed to the publication of this book. May Allah reward them for their efforts. If you have any corrections, comments or questions about this publication, please feel free to contact us.

For any suggestions please contact:
telugu@islamhouse.com

**Original Book details:**

**Book:** Did God Become Man?
**Author:** Dr A.B. Phillips
**Language:** English

**Translated & Edited by:** **Muhammed Kareemullah**
Divya Quran Educational Foundation

Published by:

The Islamic Propagation Office in Rabwah

Tel. +4454900 - 4916065

Email: **telugu@islamhouse.com**

**www.islamhouse.com**

# هل اللهُ أصبح إنساناً ؟

باللغة الإنجليزية

د . أبو أمينة بلال فِلِبسْ

1427هـ
[3285]

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
Islamic Propagation Office in Rabwah
P.O.Box 29465 RIYADH 11457 – TEL 4454900 – 4916065
FAX: 4970126 - E-Mail: rabwah@islamhouse.com
http://www.islamhouse.com

| పుస్తక యజమాని పేజీ | |
|---|---|
| పేరు | |
| ఫోన్ నం. | |
| అడ్రసు | |
| తేదీ | |
| నా నోట్సు - | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

# విషయసూచిక


| | |
|---|---|
| తొలిపలుకు | 06 |
| దేవుడి పై విశ్వాసం | 08 |
| దేవుళ్ళు | 15 |
| మానవుడు దేవుడిగా మారటం | 17 |
| దేవుడుతన సృష్టిగా మారటం | 20 |
| దేవుడు ఒక మానవుడిగా మారటం | 25 |
| మానవులు దేవుడిగా మారటం | 28 |
| ఎందుకు ? | 32 |
| దేవుడు మానవుడిగా మారినాడా? | 37 |
| మానవుడు దేవుడిగా మారినాడా? | 42 |
| దేవుడికి కుమారుడున్నాడా? | 45 |
| గ్రంథసూచిక | 50 |

# తొలిపలుకులు

దేవుడిని విశ్వసించేవారిలో **తమ విశ్వాసపు స్వభావం** గురించి వివేకం మరియు దివ్యసందేశం ఆధారంగా పునరాలోచన కలిగించటమే ఈ పుస్తకపు ముఖ్యోద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనేకసార్లు చేసిన ప్రసంగాన్నే ఈ రూపంలో మీకందిస్తున్నాను. వేర్వేరు శ్రోతల నుండి ఈ ప్రసంగానికి లభించిన ప్రోత్సాహమే దీనిని తయారు చేయటానికి నన్ను ప్రేరేపించినది. ఇది పుస్తక రూపంలో ఇంకా ఎక్కువ శ్రోతలకు చేరవలెనని నా ఆశయం.

పాఠకులకు ఈ చిన్నిపుస్తకంలోని ఆలోచనలు మరియు చర్చలు, సత్యాన్వేషణలో ఉపయోగపడగలవని సిన్సియర్ గా భావిస్తున్నాను. ఎందుకంటే 'అసలైన దేవుడిని కనుక్కోవటం మరియు ఆయన ఇష్టపడే విధంగా జీవించటం' కంటే ఎక్కువ ప్రాముఖ్యమైనది ఈ ప్రపంచంలో మరేదీ లేదు. ఎవరయితే ఈ సత్యాన్వేషణ మొదలు పెట్టటాన్ని మరియు దైవాజ్ఞల ప్రకారం జీవించటాన్ని

నిర్లక్ష్యం చేస్తున్నారో, అటువంటి వారి కోసం నేను 'దేవుడి వైపు మరలే దారిని, సమయం దాటిపోక ముందే కనుక్కోవటంలో ఆ దేవుడే వారికి సహాయపడుగాక!' అని వినయంగా ప్రార్థించటం మాత్రమే చేయగలను.

చివరిగా ఈ పుస్తకాన్ని తయారు చేయటానికి మరియు ప్రచురించడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా వారిలో ముందు వరుసలో నిలిచిన నా భార్య ఎస్థర్ మరియు శ్రీమతి దానాబదర్ లకు మరీ మరీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

**డా. అ. బి. ఫిలిప్స్**

**(PhD Theology, University of Wales, U.K.)**

**Preston University**
**Ajman, UAE, March 2003**

# దేవుడి పై విశ్వాసం

ఎల్లప్పుడూ అత్యంత అధిక సంఖ్యలో మానవులు దేవుడి పై విశ్వాసముంచారు. అతి ప్రాచీన నాగరికతల నుండి నేటి ఆధునిక సమాజముల వరకు, మానవ సంస్కృతి పునాదులను దేవుడే కేంద్రంగా ఉన్న ధర్మములు రూపొందించాయి. 20వ శతాబ్దంలో కమ్యూనిజం తెరపైకి వచ్చే వరకు, వాస్తవంగా మొత్తం చరిత్రలో దేవుడి ఉనికిని తిరస్కరించే నాస్తికత్వం అతి కొద్ది మందికి మాత్రమే పరిమితమై ఉండేది. నేటికీ, డార్విన్ సిద్ధాంతాల ప్రేరణలతో 'దేవుడు అనేది కేవలం మానవుడి మొత్తం భ్రమల ఊహాకల్పన మాత్రమేనని' వాదిస్తున్న పశ్చిమ దేశాల సెక్యులర్ సమాజాలలోని నూతన సామాజిక శాస్త్రవేత్తల కంటే, దేవుడిని దృఢంగా విశ్వసించే సామాన్య ప్రజల మరియు శాస్త్రవేత్తల సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉన్నది. (అంటే సామాన్య మానవుడి నుండి ప్రసిద్ధ శాస్త్రవేత్తల వరకు దాదాపుగా అక్కడి ప్రజలందరూ దేవుడిని దృఢంగా విశ్వసిస్తున్నారనేది ఒక నగ్నసత్యం.)

దేవుడి ఉనికిని బలపరుస్తున్న ప్రముఖ సంస్థల పురావస్తు పరిశోధనా రిపోర్టుల ఆధారంగా, మానవ సంస్కృతులను రిసెర్చి చేసే కొందరు శాస్త్రవేత్తలు 'దేవుడి విశ్వాసం సహజంగా పుట్టుకతో వచ్చేదే కాని, బోధనల ద్వారా వచ్చేది కాదని' నిర్ణయించినారు. అనేక సామాజిక శాస్త్రవేత్తలు దీనికి వ్యతిరేక సిద్ధాంతాలు

ప్రతిపాదిస్తున్నప్పటికీ, ఇటీవలి వైజ్ఞానిక పరిశోధనల ఫలితాలు మాత్రం 'దేవుడి విశ్వాసం సహజమైనది' అనే కొంత మంది శాస్త్రవేత్తల అభిప్రాయాన్నే బలపరుస్తున్నాయి. "God Spot is found in the Brain" (మెదడులోని దైవస్థానం కనిపెట్టబడినది) అనే పరిశోధనా పత్రంలో శాన్డీగోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయపు ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ విలయనూర్ రామచంద్రన్ మతపరమైన దైవవిశ్వాస గుణం మెదడులో నిక్షిప్తమై ఉన్నదని తెలిపారు

## 'God spot' is found in brain

by Steve Connor

Science Correspondent

SCIENTISTS believe they have discovered a "God module" in the brain, which could be responsible for man's evolutionary instinct to believe in religion.

A study of epileptics, who are known to have profoundly spiritual experiences, has located a circuit of nerves in the front of the brain, which appears to become electrically active when they think about God.

The scientists said that although the research and its conclusions are preliminary, initial results suggest that the phenomenon of religious belief is "hard-wired" into the brain.

Epileptic patients who suffer from seizures of the brain's frontal lobe said they frequently experience intense mystical episodes and often become obsessed with religious spirituality.

A team of neuroscientists from the University of California at San Diego said the most intriguing explanation is that the seizure causes an over-stimulation of the nerves in a part of the brain dubbed the "God module".

"There may be dedicated neural machinery in the temporal lobes concerned with religion. This may have evolved to impose order and stability on society," the team reported at a conference last week.

The results indicate that whether a person believes in a religion or even in GOD may depend on how enhanced this part of the brain's electrical circuitry is.

Dr. Vilayanur Ramachandran, head of the research team, said the study involved comparing epileptic patients with normal people and a group who said they were intensely religious.

Electrical monitors on their skin – a standard test for activity in the brains temporal lobes – showed that the epileptics and the deeply religious displayed a similar response when shown words invoking spiritual belief.

Evolutionary scientists have suggested that belief in God, which is a common trait, found in human societies around the world and throughout history, may be built into the brain's complex electrical circuitry as a Darwinian adaptation to encourage cooperation between individuals.

If the research is correct and a "God module" exists, then it might suggest that individuals who are atheists could have a differently configured neural circuit.

A spokesman for Richard Harries, the Bishop of Oxford, said whether there is a "God module" is a question for scientists, not theologians. "It would not be surprising if God had created us with a physical facility for belief," he said.[1]

[1] *The Sunday Times*, 2 Nov. 97, p. 19.

*"మెదడులో 'దైవస్థానం' కనిపెట్టబడినది"* ***స్టీవ్ కన్నర్, వైజ్ఞానిక విలేఖరి***

*మనిషిలో 'మతాన్ని నమ్మటం' అనే సహజగుణం రూపొందటానికి కారణమైన "మెదడులోని దైవస్థానాన్ని" కనిపెట్టామని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.*

*అధ్యాత్మిక అనుభవాలలో అపారజ్ఞానంగల మూర్ఛరోగ పరిశోధకుల అధ్యయనం ప్రకారం, దైవం గురించిన ఆలోచనలు రాగానే మెదడు ముందు భాగంలోని ఒక నరాల వలయం ఆశ్చర్యకరంగా చైతన్యం అవటాన్ని వారు గుర్తించారు. ఈ పరిశోధనలు మరియు దాని పర్యవసానాలు ఆరంభదశలో ఉన్నప్పటికీ తొలిఫలితాల ఆధారంగా మతపరమైన దైవవిశ్వాసగుణం మెదడులోని దృఢమైన నరాలలో నిక్షిప్తమై వుందని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.*

*తరచుగా తీవ్రమైన వర్ణించనలవికాని బాధను అనుభవస్తుంటామని మరియు తరచుగా మతపరమైన అధ్యాత్మిక భావాలు తమను పట్టుకుని పీడిస్తున్నట్లు అనిపిస్తుందని మెదడు ముందుభాగం హఠాత్తుగా పట్టుకు పోయినట్లయి తీవ్రమైన తలనొప్పితో తల్లడిల్లుతున్న మూర్ఛరోగులు తెలుపుతున్నారు ,*

*మెదడులోని దైవస్థానంలో ఉన్న నరాలు అతిగా ఉద్రేకపడటం వలననే హఠాత్తుగా మెదడు పట్టుకుపోయినట్లయి ఉంటుందనే కారణం మాత్రమే వాస్తవానికి చాలా దగ్గరగా ఉందని శాన్డీగోలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయపు నాడీశాస్త్రజ్ఞుల (న్యూరోసైంటిస్టుల) బృందం తెలిపినది.* "నాడీమండలంలోని కొన్ని కణతలు మతానికే అంకితమై ఉండవచ్చు. ఇవి సమాజంలో శాంతి మరియు సుస్థిరతను నెలకొల్పమని ఆజ్ఞాపిస్తుండవచ్చు." అని పోయిన వారం జరిగిన సదస్సులో శాస్త్రవేత్తల బృందం నివేదించినది.

ఒక మానవుడు ఒక మతాన్ని లేక దైవాన్ని విశ్వసించటమనేది నాడీమండలంలోని ఆ చైతన్యవంతమైన నరాల వలయపు విస్తీరణం పై ఆధారపడి ఉంటుందని పరిశోధనా ఫలితాలు సూచిస్తున్నాయి. సామాన్య ప్రజలలోని మూర్ఛరోగులను మరియు సంప్రదాయక మతాభిమానాలు గలవారమని చెప్పిన మూర్ఛరోగులను పోల్చుతూ పరిశోధన సాగినదని రిసెర్చి టీమ్ యొక్క ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విలయనూర్ రామచంద్రన్ తెలియజేసినారు.

చర్మం పై అమర్చిన విద్యుత్ పర్యవేక్షక యంత్రాలతో (వీటితోనే మెదడులోని నాడీ మండలపు కణతల చైతన్యాన్ని కూడా పరీక్షించటమనేది ఒక ప్రామాణిక పద్ధతి) చేసిన పరిశోధనలలో అధ్యాత్మిక ప్రార్థనా పదాలను చూపినప్పుడు, పై రెండు తరగతుల మూర్ఛరోగులు ఒకే విధంగా స్పందిస్తున్నట్లు కనిపెట్టబడినది.

ప్రపంచవ్యాప్తంగా అన్నికాలాలలో, మానవ సమాజాలన్నింటిలో సాధారణంగా ఉన్న 'దైవిశ్వాసమనే' ఈ లక్షణం, మెదడులోని అత్యంత క్లిష్టమైన విద్యుత్ చైతన్య వ్యవస్థలో డార్విన్ వాదనను అనుసరించి మానవుల మధ్య సహాయసహకారాలు పెంపొందించ టానికి నిర్మించబడి ఉంటుందని నేటి పరిణామక్రమ (డార్విన్) సిద్ధాంత శాస్త్రజ్ఞులు (మనిషి కోతి నుండి పుట్టాడని నమ్మేవారు) అభిప్రాయబడుతున్నారు.

ఒకవేళ ఈ పరిశోధన నిజమైనదే అయితే మరియు మెదడులో దైవస్థానం పదిలంగా ఉన్నట్లయితే, నాస్తికులలో వేరే విధమైన ఇలాంటి విద్యుత్ చైతన్య వ్యవస్థ ఉండాలనే అభిప్రాయం కూడా రావచ్చు. "**మెదడులో దైవస్థానం ఉన్నదా, లేదా**" అనేది శాస్త్రజ్ఞులకు ఎదురయ్యే ప్రశ్నే కాని ధార్మికులకు ఎంతమాత్రమూ కాదు. సృష్టికర్త మానవ

శరీరంలో **దైవవిశ్వాసానికి** సంబంధించిన ఒక అంగాన్ని సృష్టించి ఉంచాడని తెలిసినా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు." అని 1997 నవంబరు 2వ తేదీ ది సండే టైమ్స్ లో ఆక్స్ ఫర్డ్ బిషప్ రిచర్డ్ హారిస్ యొక్క ప్రతినిధి ప్రకటించారు.

దైవవిశ్వాస స్థానం మెదడులో నిక్షిప్తమై ఉన్నదనటానికి సాక్ష్యాధారాలు పెరుగుతున్నా, మానవ సమాజంలో దైవం గురించి వ్యాపించి ఉన్న రకరకాల సిద్ధాంతాలు కొందరిలో 'వాస్తవంగా మతమనేది కేవలం మానవుడి సృష్టి మాత్రమే' అనే తప్పుడు ఆలోచనలు కలిగజేస్తున్నాయి. నాస్తికులలోనే కాకుండా కొందరు దైవవిశ్వాసులలో కూడా ఇలా ఆలోచించే వారున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఏదోవిధంగా వేర్వేరు మతాలను కలిపే ఒక మూల ధార్మిక సిద్ధాంతం పరిశోధనల ద్వారా కనిపెట్టబడినది. ఏక దైవారాధన వైపుకు దారిచూపే 'దేవుళ్ళందరిలోను సర్వశ్రేష్ఠుడు ఒక్కడే' అనేదే ఆ మూలసిద్ధాంతం. దీనిని నిష్ఠాపరులైన బహుదైవారాధకుల పండితులు సైతం దృఢంగా నమ్ముతారు. దీనికి ఋజువు - అనేక మతాలలోని దైవం గురించిన సిద్ధాంతాలను గమనిస్తే 'ప్రారంభంలో ప్రజలు ఏక దైవారాధకులుగా ఉండేవారని, క్రమేణా బహుదైవారాధన వారిలో చోటు చేసుకుందనే' హిందుమతపు సిద్ధాంతం ఒక ఉదాహరణగా నిలుస్తున్నది. హిందూమతంలోని అనేక దేవుళ్ళు & దేవతలలో సర్వశ్రేష్ఠుడిగా బ్రహ్మనే విశ్వసిస్తారు.

కాలక్రమంలో మతం బహుదైవారాధన నుండి విభిన్న దశలలో ఏకదైవారాధనగా మారిపోయిందని మానవజాతుల సంస్కృతులను పరిశోధించే అనేక మంది శాస్త్రవేత్తలు నిశ్చయించినారు. వారి అభిప్రాయం ప్రకారం - ఆది మానవుడి నుండి రకరకాల ప్రాకృతిక సహజ

శక్తులను విభిన్నమైన దైవాలుగా పూజించటం మొదలైనది, క్రమంగా అటువంటి అనేక మానవాతీత శక్తులన్నింటినీ రెండు దైవాలుగా (ద్వైత్వం) సమీకరించటం అంటే మంచీ చెడూ అనే రెండు విభిన్న తత్వాల దైవాలుగా సమీకరించటం జరిగినది. అదే సమీకరణ, కాలక్రమంలో చివరికి దేవుడు ఒక్కడే అనే ఏకత్వపు విశ్వాసంగా రూపాంతరం చెందినట్లు వారు అభిప్రాయపడుతున్నారు.

కాబట్టి 'మతానికి దివ్యమైన ఆరంభమేదీ లేదని మరియు కేవలం పూర్వికుల సాంకేతిక అజ్ఞానం వలన అప్పటి మానవాతీతశక్తులే కాలక్రమంలో మతాలుగా రూపాంతరం చెందినవని' మరికొందరు మానవజాతుల సంస్కృతుల పరిశోధకులు మరియు సామాజిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇంకా వైజ్ఞానిక పరిశోధనలు - ప్రకృతి రహస్యాలన్నింటినీ వెలికితీస్తాయని, ఫలితంగా ప్రకృతిని అర్థం చేసుకోవడానికి మత సిద్ధాంతాలపై ఆధారపడవలసిన అవసరం లేకుండా చేస్తాయని, ఇక చివరిగా మతాలన్నీ నామరూపాల్లేకుండా సమసిపోతాయని పైన పేర్కొన్న సైద్ధాంతికులు నమ్ము తున్నారు.
కాని సర్వలోక సృష్టికర్త పై మానవుడి అచంచల స్వాభావిక విశ్వాసం దీనికి పూర్తిగా వ్యతిరేకమైన అభిప్రాయాన్ని బలపరుస్తున్నది. దాని ప్రకారం ఏకదైవారాధకుడిగా మానవుడు జీవితం మొదలు పెట్టి, కాలక్రమంలో అనేక రకాల బహుదైవారాధనలలో దారితప్పిపోయాడు. ఈ సిద్ధాంతాన్ని ప్రాచీనజాతులన్నింటిలో కనుగొనబడిన 'ఏకైక సర్వ శక్తిమంతుడిని దృఢంగా విశ్వసించటం' అనే విషయాన్ని మరింత బలపరుస్తున్నది. కాలక్రమంలో వారు అనేక దేవుళ్ళను, మానవాతీత శక్తులను నమ్మటం మొదలు పెట్టినారు. అయినప్పటికీ వివిధ ఆరాధ్య

దైవాలలో అందరికంటే సర్వశ్రేష్ఠుడిగా వారిలోని ముఖ్యదేవుడిని విశ్వసిస్తారని కనుగొనబడినది. అలాగే అనేక బహుదైవారాధ మతాలలో వారు పూజించే వివిధ దేవుళ్ళలో ఒక దేవుడిని మాత్రమే ప్రధానమైన దైవంగా పూజించటం కనబడుతుంది. దీనిని బట్టి ప్రజలు దారి తప్పిపోక ముందు ఏకదైవారాధన మాత్రమే చేసేవారని ఋజువవుతున్నది. కాలక్రమంలో కొందరు దేవుడి ప్రత్యేక సుగుణాలను సృష్టిలోని ఇతరులకు కట్టబెట్టి, వారిని చిన్న చిన్న దేవుళ్ళుగా చేశారు. మరికొందరు వారిని కష్టకాలంలో ప్రధాన దేవుడికి సిఫార్సుచేసే మధ్యవర్తులని నమ్మింప జేస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఈనాటికీ అనేక మతాలలో సర్వశ్రేష్ఠుడైన ఆ ఏకైక దైవమే ఏదో ఒక రూపంలో మూలదైవంగా ఆరాధింపబడుతున్నాడు.

# దేవుళ్ళు

ఏదోవిధంగా అన్ని తర్కములను, హేతువాద చర్చలను మరియు సమర్ధనలను సవాలు చేస్తూ దేవుడిని విశ్వసించడమనే దృక్పథం మిగిలినది. కాని సవాలు చేసిన వివిధ తర్కములు, హేతువాద వాదనలే దైవవిశ్వాసానికి పునాదిరాళ్ళైనవి. దేవుడే మానవుడిగా మారినాడనేదే ఆ విశ్వాసం. ఎక్కడైతే అసలైన ఏక దైవత్వ విశ్వాసం క్షీణించిదో, అక్కడ పరమ శ్రేష్ఠమైన దైవ స్వరూపానికి మరియు ప్రజలకు మధ్య తమ ప్రార్ధనలు దేవుడికి చేరవేయ టానికి లేక ప్రజలకు దైవాజ్ఞలు చేర్చటానికి మధ్యవర్తులు తప్పని సరిగా ఉండాలనే నమ్మకం ఏర్పడి, ఆ మధ్యవర్తులను కూడా దేవుళ్ళని పూజించటం మొదలు పెట్టారు. ఇంకా ఆ మధ్యవర్తులే దివ్యశక్తులుగా ప్రకృతిలో మిళితమై ఉన్నాయని తరచుగా సూత్రీకరించేవారు. అందువలన ప్రాచీన కాలం నుండి నేటివరకు అడవులు, ఆకాశం, భూమి, నదులు మొదలైన సహజ వనరులను మానవులు దివ్యశక్తులుగా ఆరాధిస్తున్నారు. ప్రత్యేక సందర్భాలలో స్వయంగా ప్రకృతినే ఆరాధిస్తూ, ఇతర సమయాలలో ప్రకృతి చిహ్నాలను ఆరాధిస్తున్నారు. ఈనాటికీ అటువంటి విశ్వాసాల నుండి రూపొందిన మతవ్యవస్థలు ఎక్కువ గా స్థానిక ప్రాంతాలకే పరిమితమై, ప్రపంచంలో అక్కడక్కడా మిగిలి ఉన్న కొన్ని ప్రాచీన తెగలలో వ్యాపించి ఉన్నాయి. కాని

అటువంటి నమ్మకాలు ప్రపంచమంతటినీ ప్రభావింపజేసే ఒకే కేంద్రీయ విశ్వాస వ్యవస్థగా ఏనాడూ ఏకం కాలేదని నేటి మానవచరిత్రలో లిఖించబడి ఉన్నది.

మరోవైపు **దేవుడి ఏకత్వపు** విశ్వాసము క్రమంగా దైవపు వ్యక్తిత్వారోపణగా క్షీణించి పోయినది. ఇంకా దేవుడి దివ్యగుణాలు విగ్రహాల, చిత్రపటాల వంటి ప్రత్యేక ఆకారాలలోని మధ్యవర్తులుగా పరిగణించబడటం మొదలై, దేవుడి ఆరాధనలకు మూలాధారంగా మారిపోయినవి. దేవుడి ఏకత్వంలోని వివిధ దివ్యశక్తులే ఒక్కో దేవుడిగా, ఆరాధ్యుడిగా మారిపోయినవి. అటువంటి రూపాంతరం చెందిన విశ్వాసాలు ప్రాచీన కాలంలోనూ, ఆధునిక కాలంలోనూ భూలోకాన్ని ప్రభావింపజేసే సహజ మతాలుగా పరమోచ్ఛస్థితికి చేరినవి. క్రైస్తవమతం తమ సామ్రాజ్యాలను పూర్తిగా నాశనం చేయటం వలన, ప్రాచీన ఈజిప్టు, గ్రీకు మరియు రోమన్ మతాలు చాలావరకు అదృశ్యమైపోయినవి. కాని క్రైస్తవ వలస స్థాపనల మరియు ముస్లిం రాజుల నుండి ఏదోవిధంగా భారతదేశంపు హిందూమత సిద్ధాంతం తనను తాను కాపాడుకుని దాదాపు ఒక బిలియన్ ప్రజల దేశీయ మతంగా నిలదొక్కుకో గలిగినది. ఒక్క బాలీను వదిలి, తూర్పు ప్రాంతంలోని ఎక్కువ దేశాలపై, ఇస్లాం మరియు క్రైస్తవం తమ అంతర్జాతీయ ప్రాబల్యాన్ని ప్రత్యక్షంగా చూపినవి. అలాగే బౌద్ధత్వం నుండి ఉత్పన్నమైన వివిధ మతాలు ఇక్కడి కోట్ల కొద్దీ ప్రజల ప్రధాన మతాలుగా స్వీకరించబడినవి. వివిధ రూపాలలో హిందూ సంస్కరణ ఉద్యమం నేడు పశ్చిమంలో కూడా వ్యాపిస్తున్నది.

# మానవుడే దేవుడిగా మారటం

హిందూ మతంలోని మూలసిద్ధాంతం ప్రకారం సృష్టిలోని ప్రతిదీ దైవమే. సృష్టికర్త అయిన దేవుడికి మరియు సృష్టికి మధ్య ఎటువంటి ప్రత్యేక భేదం లేదు. హిందూ మత సిద్ధాంతాల ప్రకారం ప్రతి జీవికి ఒక ఆత్మ ఉంటుంది. ఈ ఆత్మ యే బ్రహ్మ అనబడే అసలు పరమాత్మ (దేవుడు) అని వారి నమ్మకం. ఫలితంగా ఆత్మ మరియు పరమాత్మ (దేవుడు) రెండూ విభిన్నమైనవి కావు అని వారి మూలవిశ్వాసము. ఇంకో మాటలో మానవాత్మ కూడా దివ్యమైనదే (దేవుడిలోని ఒకభాగమే) అని వారు నమ్మకం. ఇంకా బ్రహ్మ శరీరంలోని వేర్వేరు భాగాల నుండి వేర్వేరు కులాలు, వర్గాలు జన్మించాయని అంటారు. ప్రతి కులం, బ్రహ్మదేవుడి శరీరంలోని ఏభాగం నుండి మానవుడు పుట్టింపబడినాడో తెలియ జేస్తుందంటారు. బ్రహ్మ తలభాగం నుండి హిందూ సమాజంలో ఉన్నత కులస్థులుగా, జ్ఞానవంతులుగా ప్రఖ్యాతి చెందిన బ్రాహ్మణులు జన్మించారని, పరాక్రమవంతులుగా ప్రసిద్ధి చెందిన క్షత్రీయులు భుజాల నుండి, వర్తకులైన వైశ్యులు మధ్యభాగం నుండి మరియు సమాజ సేవకులు, తక్కువ స్థాయి కులస్థులైన శూద్రులు బ్రహ్మదేవుడి పాదాల నుండి సృష్టింప బడినారని హిందువుల నమ్మకం. పైకి నాలుగు కులాలున్నట్లు పేర్కొనబడి నప్పటికీ వాస్తవంగా అనేక ఉప కులాలుగా, శాఖలుగా హిందూ

సమాజం విభజింపబడి ఉన్నది. అంటే ప్రతి ఒక్క ముఖ్యకులం అనేక వేల చిన్న చిన్న ఉపకులాలుగా పునర్విభజింపబడినది. ఏ మానవుడైనా సరే మరణం తర్వాత పునర్జన్మనెత్తుతాడని హిందువుల విశ్వాసం. ఆ చనిపోయిన వాని భౌతిక శరీరం నుండి ఆత్మ బయటికి వచ్చి మరల మరల జన్మిస్తుంటుంది. అంటే ఆత్మకు మరణం లేదు. కాని వచ్చే జన్మలో ఇంకా ఉన్నత కులంలో పుట్టవచ్చు లేక ఇంకా తక్కువ కులంలో పుట్టవచ్చును. ఒకవేళ ప్రస్తుత జన్మలో మంచిపనులు చేసినట్లయితే తరువాతి జన్మలో వారు ఉన్నత కులంలో పుడతారు. ఒకవేళ ఈ జన్మలో పాపపు పనులు చేసినట్లయితే తరువాతి జన్మలో వారు ఇంకా తక్కువ కులంలో జన్మిస్తారు. ఇటువంటి సిద్ధాంతాల వలన మానవుడు ఆత్మవిశాసం కోల్పోయి, వైరాగ్యానికి గురవుతున్నాడు. దీని కారణంగా ప్రతి సంవత్సరం అనేక మంది ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. తేలికగా పరిష్కారమయ్యే చిన్న చిన్న సమస్యలకు కూడా ఆత్మహత్యే శరణ్యమని త్వర పడుతున్నారు. తమ ఇళ్ళలోని ఫ్యానుకు ఉరివేసుకునో, పురుగులమందు త్రాగో, రైలు క్రింద పడో, లేక వేరే విధంగానో ఆత్మహత్య చేసుకున్నారనే వార్తలు ప్రతి రోజు మన ముందుకు వస్తున్నాయి. ఒంటరి వాళ్ళు మాత్రమే కాకుండా తరచుగా కుటుంబాలకు కుటుంబాలు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇండియా క్రికెట్ జట్టు శ్రీలంకతో ఓడిపోయిందని ఒక హిందువు

ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఇటీవల ఒక వార్తాపత్రిక ప్రచురించినది. ఇటువంటి ఆత్మహత్యలకు పునర్జన్మపై ఉన్న నమ్మకం కూడా ఒక కారణమని రిసెర్చ్‌ల ద్వారా తెలుస్తున్నది. ఈ ప్రాపంచిక కష్టాలనుండి ఆత్మహత్యల ద్వారా తేలికగా గట్టు ఎక్కవచ్చని తక్కువ కులాలలో పుట్టిన అనేక మంది అభిప్రాయ పడుతున్నారు. త్వరగా ఈ దేహాన్ని వదలితే వచ్చే జన్మలోనైనా ఉన్నత కులంలో పుట్టవచ్చనే ఆశ ఈ జీవతాన్ని చేతులారా అంతం చేసుకోవటానికి ప్రోత్సహిస్తున్నది. అనేక పునర్జన్మల తర్వాత మానవుడి ఆత్మ అత్యుత్తమమైన బ్రాహ్మణకులంలో జన్మిస్తుందని, అదే ఆఖరి జన్మని, ఇక ఆ తర్వాత మరల మానవరూపంలో జన్మించక, పరమాత్మలో లీనమైపోతుందని హిందువుల విశ్వాసం. ఇలా ఆత్మ, పరమాత్మలో కలిసిపోవడాన్నే 'మోక్షం' పొందటం అంటారు. బౌద్ధమతంలో దీనిని 'నిర్వాణం' అంటారు. అంటే మానవుడి ఆత్మ అనేక పునర్జన్మల తర్వాత, అంతిమంగా పరమాత్మ అనబడే బ్రహ్మదేవుడిలో కలిసిపోతుంది. ఆత్మ, పరమాత్మలో ఏకమైపోతున్నది. మానవుడే దేవుడిలో కలిసి పోతున్నాడు. ఈ విధంగా మానవుడే దేవుడై పోతున్నాడు. (సంస్కృతంలోని మూల వేదాంతాలలో మోక్షం అంటే అర్థం బయటకు ఊది వేయబడటం అంటే ప్రపంచ కోరికలన్నీ నశింప చేసుకోవటం. తరచుగా ఈ పదం బౌద్ధమతంలో కూడా వాడబడుతుంది. హీనయాన బౌద్ధమతంలో ఇది కోరికల నిర్మూలన అని, మహాయాన బౌద్ధమతంలో బ్రహ్మానందమైన, పరమ సుఖమైన స్థితి అని అనబడుతుంది.)

# దేవుడు తన సృష్టిగా మారటం

హిందూమతంలో బ్రహ్మదేవుడి ఒక్కో దివ్యగుణం ఒక్కో దైవంగా చూపబడినది. సృష్టించే దివ్యగుణం సృష్టి దేవుడు అయిన బ్రహ్మగా, భద్రపరచే దివ్యగుణం రక్షక దేవుడు అయిన శ్రీమహావిష్ణువుగా, ఇంకా విధ్వంసం చేసే దివ్యగుణం లయకారుడైన మహాశివుడిగా మారిపోయినవి. వీటిలో అత్యంత ప్రసిద్ధిచెందిన శ్రీమహావిష్ణువు రకరకాలుగా ప్రజల మధ్యకు వివిధ ప్రాంతాలలో, వివిధ కాలాలలో వచ్చాడని హిందువుల విశ్వాసం. దీనినే సంస్కృతంలో అవతారమని అంటారు. అవతారం అంటే నింగి నుండి నేల పైకి దిగిరావటం. దేవుడే మానవుడిగా మారి లేదా ఈ ప్రపంచంలోని ఏదో ఒక సృష్టిరూపంగా మారి భూలోకంలోనికి దిగివస్తాడని వారి అభిప్రాయం. అవతారమనే పదం ప్రత్యేకంగా మహావిష్ణువు యొక్క దశావతారాలను సూచిస్తుంది. వాటిలో ఒకటి మత్స్యావతారం అంటే దేవుడు చేప రూపంలో అవతరించటం, అలాగే కూర్మావతారంలో దేవుడు తాబేలు రూపంలో అవతరించటం, వరాహావతారంలో దేవుడు అడవి పంది రూపంలో అవతరించటం, నరసింహావతారంలో దేవుడు సగం మనిషి మరియు సగం మృగం రూపంలో అవతరించటం, వామనావతారంలో దేవుడు మరుగుజ్జు ఆకారంలో అవతరించటం. ప్రఖ్యాత శ్రీరామావతారంలో దేవుడు మానవ

రూపంలో అవతరించటం. సినిమాలు, టీవీ సీరియళ్ళు తయారుచేసి, ఇండియాలో మాటిమాటికీ చూపించే రామాయణం అనే పురాణంలో శ్రీరాముడు ప్రధాన పాత్రధారి. ఇంకో ప్రసిద్ధి చెందిన మహావిష్ణువు మానవుడి అవతారం శ్రీకృష్ణావతారం. దీని గాథ మహాభారతంగా ప్రఖ్యాతి చెందినది. భూదేవిని రాక్షసుల బారి నుండి రక్షించడానికి, మితిమీరిన జనాభా వలన పెరిగిపోయిన భూమండలపు బరువు తగ్గించటానికి, అరాచకం ప్రబలి పోకుండా ఆపటానికి, దేవుళ్ళు మానవ అవతారాలలో దిగి వచ్చినట్లు హిందూమత ఇతిహాస కేంద్రమైన భగవద్గీత (Dictionary of World Religions, p 448)లో పేర్కొనబడినది. "అసలు దేవుడి అవతారాలెన్ని? మరియు ఏ ఏ జీవాల రూపంలో అవతారం ఎత్తినాడు?" అనే విషయాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, పై అవతారాలను మాత్రం హిందువులందరూ అంగీకరిస్తారు. కాబట్టి మానవుడే దేవుడని లేదా దేవుడిలోని ఒక భాగమని, ప్రపంచ జనాభాలో దాదాపుగా 5వ వంతు ప్రజలు అనుసరిస్తున్న హిందూమతపు మూలవిశ్వాసం. అంటే సర్వలోక సృష్టికర్త అయిన దేవుడికి మరియు అతడి సృష్టిలోని ఒక భాగమైన మానవుడికి మధ్య ఉన్న తేడా కేవలం దేవుడి అద్భుత శక్తులు మాత్రమే అనే వారి విశ్వాసం స్పష్టమవుతుంది.

హిందూ మత అవతార సిద్ధాంతాలను స్వంత మార్పులతో ప్రసిద్ధ బౌద్ధమతం పంచుకుంటున్నది. స్పృహ ఉన్న ప్రతి వ్యక్తిలోనూ

'బౌద్ధత్వం' ఉంటుందని, అందువలన ప్రతి ఒక్కరూ బుద్ధుడిగా మారే శక్తి కలిగి ఉంటారని బౌద్ధమతం బోధిస్తున్నది. ప్రారంభపు బోధనల ద్వారా గౌతమబుద్ధుడు, తన జీవితం గడుపుతూ బోధనలు చేసిన ఒక సత్యమైన మానవ ఆచార్యుడు మాత్రమేనని అర్ధమవుతుంది. {థెర్వాద బౌద్ధత్వం అంటే పూర్వీకుల (పెద్దల) మత సిద్ధాంతం అనేది వ్యక్తిగతంగా ఆచరిస్తు, పాపాల నుండి మరియు దాని పర్యవసానాల నుండి స్వయంగా తాను ముక్తి పొందటానికి ప్రయత్నించే ఒక అత్యవసర నైతిక మానసిక శిక్షణ. కేవలం వినయం, బ్రహ్మచర్యం, దారిద్రం మొదలగు నియమాలు పాటిస్తూ సమాజంతో కలవకుండా వేరుగా సహనంతో, నిలకడగా పట్టుదల విడువకుండా నిష్ఠగా మత జీవితం గడపగల సన్యాసులు మాత్రమే ఆచరిస్తూ నిర్వాణం పొందగలరు. అలా నిర్వాణం పొందిన వారినే అర్హంత్ లని పిలుస్తారు. రెండు రకాలైన నిర్వాణాలున్నాయి. ఒకటి అవశేషం మిగల్చుతూ నిర్వాణం చెందటం మరొకటి అవశేషం మిగల్చకుండా నిర్వాణం చెందటం. మొదటి నిర్వాణాన్ని అర్హంత్ లు ఈ ప్రపంచ జీవితంలోనే సాధించగలరు. ప్రతివానిలో ఉండే ఐదు సామూహికాలు [ఐదు స్కంధములు – 1. పదార్థం, 2. అనుభూతి, 3. స్ఫూర్తి(గ్రహణశక్తి), 4. దేనికైనా అనుకూలంగా ఉన్న మానసిక లేదా శారీరక శక్తి 5. నైతిక చైతన్యం] అలాగే ఉండి, కేవలం పునర్జన్మకు కారణమైన అత్యాకాంక్ష మాత్రం నశించిపోవును. అవశేషం మిగల్చకుండా నిర్వాణం చెందటమనేది అర్హంత్ చనిపోయిన తర్వాత సంభవించే స్థితి. బుద్ధుడు ఈ స్థితి గురించి ఎటువంటి వివరణ ఇవ్వలేదు. ఇంకా ప్రతి యుగంలో ఒక బుద్ధుడు మాత్రమే అవతరించగలడని మరియు దివ్యజ్ఞానం కొందరు ఉత్తముల కోసం మాత్రమే ప్రత్యేకించబడినదనే సిద్ధాంతాన్నే హీనయానమని (చిన్న వాహనం) అంటారు. థెర్వాద సన్యాసులు మరీ స్వార్థపరులని మరియు మతబోధనలను వ్యక్తిగతం చేసుకుంటున్నారనే విమర్శలు గౌతమబుద్ధుడి మరణం తర్వాత వచ్చాయి. వారిలో వారికి

అభిప్రాయ భేదాల వలన విరోధాలేర్పడి, బౌద్ధత్వం మార్పులు చెందుతూ, చివరికి మహాయానం (పెద్దవాహనం) అనబడే ఇంకో నూతన సిద్ధాంతంగా అవతరించినది. (*Dictionary of World Religions*, pp. 126-127) }

ఏదోవిధంగా మహాయాన బౌద్ధమతం 'అమర బుద్ధుడి ఆలోచన పరమ సత్యమైనది' అని బోధిస్తూ బుద్ధుడికి దైవత్వాన్ని చేర్చుతున్నది. ఇంకా ఈ అమర బుద్ధుడే తన సందేశాన్ని మానవ జాతికి చేరవేస్తూ, వారి మధ్య జీవించటానికి మరియు పనిచేయటానికి స్వయంగా వేర్వేరు యుగాలలో భూలోక బుద్ధుడిగా అవతరిస్తుంటాడని, ఈ విధంగా బౌద్ధమత స్థాపకుడైన గౌతముడు, అమరబుద్ధుడు సృష్టించిన బుద్ధావతారాలలో, కేవలం ఒక దివ్యమైన ప్రతిరూప బుద్ధావతారం మాత్రమేనని వారి విశ్వాసం. (*Dictionary of World Religions*, pp. 129)

దేవుళ్ళు, స్వర్గం, నరకం.... మొదలైన అనేక భారతీయ మత సిద్ధాంతాల మూలకాలను కూడా బౌద్ధత్వం తనలో కలుపు కున్నది. ఇంకా ఆపదలనుండి రక్షించమని దేవతలను వేడుకునే సుప్రసిద్ధమైన వ్యక్తిగత హిందూ మత భక్తి గీతాలనూ బల పరుస్తున్నది. సమగ్రమైన, సంపూర్ణమైన కొన్ని *బౌద్ధత్వపు లక్షణాలే, అమర బౌద్ధావతారాలుగా మరియు అధ్యాత్మిక చింతనలో మునిగి ఉండే బౌద్ధసత్వుల దివ్యగుణాలుగా అవతరించాయిని వారు భావిస్తున్నారు. అవి అధ్యాత్మిక ప్రపంచంలో ఉండి, తమ భక్తులకు అవసరమైన సలక్షణాలు,

సంరక్షణ మరియు సహాయాన్ని అందిస్తాయని అంటారు. *{నిజానికి **బౌద్ధసత్వమనే** ఈపదం జ్ఞానాన్వేషణ స్థితిలోనే ఉన్న పూర్వపు బౌద్ధులను సూచిస్తుంది. మహాయానంలో బౌద్ధసత్వుడు జ్ఞానాన్వేషణలో ఉన్నవారికి సహాయంగా తన చిట్టచివరి సంపూర్ణజ్ఞానాన్ని మరియు నిర్వాణం పొందటాన్ని వాయిదా వేసినాడని ఉన్నది. (*Dictionary of World Religions*, p. 112)}

అమర బౌద్ధసత్వులలో ముఖ్యులు - 'జాలి' గుణరూపంలోని అవలోకితేస్వరుడు మరియు 'తెలివి' గుణరూపంలోని మంజుశ్రీ. అలాగే అమర బౌద్ధులలో ముఖ్యులు - శాంత స్వరూపుడైన అక్షోభ్యుడు, దివ్యకాంతి రూపుడైన అమితభుడు మరియు అమర జీవిత రూపుడైన అమితయుష్యుడు.

# దేవుడు ఒక మానవుడిగా మారడం

క్రైస్తవుల ‘దేవుడి అవతరణ’ అనే విశ్వాసం ప్రాచీన గ్రీకు సిద్ధాంతాల పై ఆధారపడి ఉన్నది. దేవుడు మానవ రూపంలో అవతరించాడనే వివరణలో మొట్ట మొదటిసారి వాడిన పదాలు జాన్ యొక్క గోస్పెల్ 1:1 & 14 లో ఇలా ఉన్నాయి - "ఆరంభంలో దైవవాక్యం (లోగోస్) మాత్రమే ఉండేది మరియు ఆ దైవవాక్యం దేవుడి దగ్గర ఉండేది మరియు ఆ దైవవాక్యమే దేవుడు". గోస్పెల్ రచయిత జాన్ ఇలా తెలిపెను "మరియు దైవవాక్యం భౌతిక శరీరంగా మారి మన మధ్య జీవిస్తున్నది. దైవానుగ్రహం మరియు సత్యంతో నిండి ఉన్నది" గ్రీకుపదం ‘లోగోస్ = దైవవాక్యమని’ ఇంగ్లీషులో అనువదించినప్పటికీ, ఇంగ్లీషు భాషలో దానికి సరిపడే ఏ పదమూ లేదు. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం నుండి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు గ్రీకు అధ్యాత్మికత (Greek metaphysical) ఊహలకు సాంకేతికపదంగా వాడుకలో ఉండటమే లోగోస్ అనే ఈ పదం యొక్క ప్రత్యేకత. ఇంకా ఈ పదం క్రైస్తవ మరియు యూదు స్వార్థపండితుల స్వప్రయోజనాలకు కూడా వాడుకోబడినది. హెరాకెలైట్స్ (540-480B.C.) యొక్క విశ్వానికి సంబంధించిన ప్రోత్సాహక నియమ వచనాలలో మొదటిసారిగా 'లోగోస్' పదం కనబడినది. కాని శాస్త్రవేత్త అరిస్టాటిల్ కాలం వచ్చేసరికి 'లోగోస్' పదాన్ని, ప్రాధాన్యతలేని

నోస్ (మనస్సు, బుద్ధి, ప్రపంచజ్ఞానం) అనే పదం తొలగించి వేసినది. స్టోయిక్స్ (Stoics) వ్యవస్థలో లోగోస్ పదం మరల కనబడినది. సృష్టి పరమోద్దేశాన్ని, సంకల్పాన్ననుసరించి ప్రాణుల సృష్టివికాసాలు జరుగుతాయనే తన సిద్ధాంతానికి అతడు 'లోగోస్' మరియు 'దేవుడ'ని పేరుపెట్టెను.

అలెగ్జాండ్రియా నివాసి అయిన ఫిలో Philo (d. 50 C.E.) అనే యూదు తత్వశాస్త్రవేత్త 'పాతనిబంధన' (Old Testament) అనే సృజనాత్మక పదాన్ని, స్టోయిక్స్ (Stoics) వ్యవస్థలోని లోగోస్ పదంతో సరిపోలినదిగా గుర్తించెను. ఆ విధంగా లోగోస్ అనే పదం 'ప్రపంచంలో స్వయంగా దేవుడిని సూచిస్తుంది' అనే అతీత సిద్ధాంతంగా మారిపోయినది. కాని లోగోస్ లో ముక్తిమార్గాన్ని చూపే పని అంటే అత్యున్నత అధ్యాత్మిక స్థాయికి చేర్చే మార్గాన్ని చూపే పని కూడా ఉన్నది. జాన్ యొక్క గోస్పెల్ లో లోగోస్ అంటే సృజనాత్మకమైన పదం మరియు విముక్తి కలిగించే పదం. అయితే రెండవ భావానికి అంటే విముక్తి కలిగించే భావానికి, మొదటి భావం అంటే సృజనాత్మకం పై ఎక్కువ ప్రాముఖ్యత నివ్వబడినది. (*Dictionary of Philosophy and Religion*, p. 314.)

ఈ విశ్వాసానికి ఒక కారణం కావలసివచ్చినది. అందుకని మానవుల తొలిపాపం (సహజపాపం) మరియు దివ్యమైన త్యాగం (ఏసుక్రీస్తు దైవ ప్రీతికోసం శూలారోహణం చెయ్యడం) అనే భావాలు

కనుగొనబడినవి. ఆదం (దేవుడు ఆయనపై శాంతించుగాక) చేసిన తొలిపాపం తరతరాలుగా పెరుగుతూ, పెరుగుతూ చివరికి ఏ మానవుడి త్యాగం నిర్మూలించలేనంత మోతాదులో పెరిగి పోయినది. అందువలన ఒక దివ్యమైన త్యాగపు అవసరం కలిగినది. ఫలితమే దేవుడికి కలిగిన మానవ కుమారుడు, ఆ మానవ కుమారుడే స్వయంగా అవతరించిన దేవుడు. దేవుడి కుమారుడు ఆ తర్వాత శూలారోహణం చేసి మొత్తం మానవజాతి తరుపున దేవుడికి తనకై తాను బలిగా సమర్పించుకుంటూ చనిపోయాడు, అంటే దేవుడే స్వయంగా చనిపోయాడు. దేవుడి కుమారుడు అంటే స్వయంగా దేవుడు, తర్వాత మరల బ్రతికినాడు. ప్రస్తుతం దేవుడి సింహాసనానికి కుడివైపున కూర్చుని, ప్రపంచ నాశనం తర్వాత మానవజాతిని విచారించుటకు నిరీక్షిస్తున్నాడు.  కాబట్టి, ప్రపంచ జనాభాలో దాదాపుగా 5వ వంతున్న క్రైస్తవులు కూడా దేవుడు మానవుడిగా చరిత్రలో ఒకే ఒకసారి అవతరించాడని, ఇంకా విముక్తి కోసం అటువంటి దైవావతరణ విశ్వాసం తప్పనిసరని నమ్ముతున్నారు.

## మానవులు దేవుడిగా మారటం

మానవత్వపు దృష్టిలో జీసస్ (దేవుడు ఆయనపై శాంతించు గాక) దేవుడని మరియు మొత్తం మానవజాతిలో దైవత్వానికి అర్హుడైన ఏకైక మానవుడని క్రైస్తవుల నమ్మకం. హిందూమతం మరియు బౌద్ధమతం వలే ఇస్లాంలోని అనేక మంది అనుచరులున్న కొన్ని విశ్వాసవర్గాలు కూడా మానవులకు ఏదోవిధంగా దేవుడయ్యే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

వారి నమ్మకాలకు మూలం ప్రాచీన గ్రీకు రహస్య మత కాండల ఆధారంగా ఏర్పడిన మిస్టిసిశమ్ అనబడే కల్పితగాథలలో కనబడుతుంది. మిస్టిసిశమ్ (*Mysticism)* అంటే గాఢమైన తత్త్వవిచారం లేదా ఆత్మార్పణం ద్వారా దేవుడిలో ఐక్యం చెందడం లేక ఆయనలో లీనమైపోవడం (అధ్యాత్మికశక్తుల ద్వారా సామాన్య ప్రజలకు అతీతమైన విషయ పరిజ్ఞానాన్ని సాధించవచ్చుననే నమ్మకం) మరియు మానవ జీవిత ఏకైక లక్ష్యం దేవుడిలో లీనమైపోవడేనని నమ్మటం. గ్రీకు తత్వవేత్త 'ప్లాటో' తన రచనలలో, ముఖ్యంగా తన ప్రసంగంలో ఇదే విషయాన్ని పేర్కొనెను. అందులో మానవాత్మ క్రమంగా అధ్యాత్మిక నిచ్చెన ఎక్కుతూ చివరికి దేవుడిలో ఎలా కలిసిపోతుందో వివరించెను. (*Colliers Encyclopedia*, vol. 17, p. 114). వారి ఈ నమ్మకాలకు ఆధారం 'భౌతిక ప్రపంచపు వలలో చిక్కిపోయిన దేవుడి అసలు భాగాలే ఈ మానవజాతి' అనే

భావన.  మానవాత్మ ను కప్పివేసి ఉన్న తొడుగే భౌతిక శరీరం. కాబట్టి వారి అభిప్రాయం ప్రకారం మానవాత్మ దివ్యమైనది. ఇంకా భౌతికప్రపంచపు వలలో చిక్కిపోయిన దేవుడి భాగం అందులో నుండి స్వయంగా విముక్తి పొంది, దేవుడిలో కలిసిపోతుందని వారి నమ్మకం.

ముస్లింలలో ఒక వర్గం కూడా ఇదే ఆలోచనను ప్రోత్సహించినది. ఆ వర్గపు అనుచరులు సంప్రదాయకంగా 'సూఫీలు' అని పిలవబడుతున్నారు. 'సూఫీ' అనే పదం ఇంగ్లీషులో మిస్టిసిశమ్ (*Mysticism)* అని లేక ఇస్లామిక్ మిస్టిసిశమ్ అని తరచుగా అనువదించబడుతుంది. ఇస్లామిక్ మిష్టిసిశమ్ అనే భావం గ్రీకు మిష్టిసిశమ్ పైనే ఆధాపరపడి ఉన్నది. అంటే మానవాత్మ దివ్యమైనదని మరియు కొన్ని అధ్యాత్మిక పద్ధతుల ద్వారా దేవుడిలో కలిసిపోతుందనేది వారి నమ్మకం. వివిధ సూఫీవర్గాల దైవారాధన వ్యవస్థలు '**తరీఖా**' (మార్గము) లని పిలవబడు తున్నాయి.  ప్రతి దైవారాధన వ్యవస్థ దాని అసలు స్థాపకుడి పేరు మీదుగా పిలువబడుతూ, తనకు తోచిన రీతిలో ప్రత్యేక ఆరాధనా పద్ధతులను ప్రకటిస్తున్నది. అంతే కాకుండా తన అనుచరులను ఆ పద్ధతులనే తప్పక ఆచరించమని ఆజ్ఞాపిస్తున్నది.  ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రార్థించి, మానసికంగా మరియు శారీరకంగా సాధన చేసినట్లయితే దేవుడిలో కలిసి పోతారని దాదాపుగా అన్ని సూఫీ వర్గాలు తమ అనుచరులకు బోధిస్తున్నాయి. ఇలా కలిసి

పోవటాన్నే అరబీలో 'ఫనా' అని పేరు పెట్టారు, దాని అర్థం కరిగి పోవటం (Ihyaa‘Uloom adDeen,vol.4, p.212) మరొక పేరు '**ఉసూల్**' అంటే 'గమ్యస్థానానికి చేరటం' దేవుడిలో ఐక్యమై పోవడమనే ఆలోచనను ముస్లిం పండితులు తిరస్కరించారు, కాని సామాన్య ప్రజలు ఆదరంతో స్వీకరించారు. 10వ శతాబ్దంలోని ఒక సూఫీభక్తుడు అల్ హల్లాజ్(858–922), బహిరంగంగా తనే దేవుడని ప్రకటించుకుని, అనేక కవితలు మరియు **కితాబుత్తవాసీన్** అనే పుస్తకం వ్రాసినాడు. అతడు అందులో ఇలా ప్రకటించినాడు "మీరు దేవుడిని గుర్తించలేక పోయినట్లయితే కనీసం ఆయన చిహ్నాల నైనా గుర్తించండి, నేనే చిట్టచివరి సంపూర్ణమైన సత్యం, ఎందుకంటే సత్యం ద్వారా నేను అమరమైన సత్యవంతుడిని. దుష్టశక్తులైన ఇబ్లీసు (షైతాను) మరియు ఫిరౌనులే నా స్నేహితులు మరియు గురువులు. నరకాగ్ని ద్వారా ఇబ్లీసు భయపెట్టబడినాడు అయినా అతడు తనకు మరియు దేవుడికి మధ్య దేనినీ గుర్తంచలేదు, నేను చంపబడినా, సిలువ ఎక్కించబడినా, నా కాళ్ళు & చేతులు నరకబడినా కూడా నా అభిప్రాయాన్ని ఉపసంహరించుకోను" (*Idea of Personality*, p. 32.) ఇబ్నె అరబీ (1240సం.) ‘దేవుడిలో కలిసిపోవడం’ అనే నమ్మకాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయి, కేవలం దేవుడు మాత్రమే ఉన్నాడని ప్రకటించెను, తన రచనలలో ఒకచోట ఇలా వ్రాసినాడు "మొత్తం సృష్టిలో తను మాత్రం గుర్తించలేని అభౌతిక మూల పదార్థంగా ఉండి, కేవలం వాటిని

బహిరంగంగా కన్పించేటట్లుగా నిర్మిస్తున్న అతడే గౌరవనీయుడు" (*AlFutoohaat alMakkiyyah*, vol. 2, p. 604.)

మరొక చోట ఇలా ప్రకటించినాడు "ఏవైతే కనబడు తున్నాయో వాటన్నింటి అభౌతిక మూలపదార్థం అతడే. మరియు ఏవైతే కనపడనివి ఉన్నాయో వాటన్నింటిలోనూ కనపడగలిగేది అతడే. ఎవరైతే అతడిని చూడగలరో వారెవరో కాదు, స్వయంగా అతడే. మరియు అతడు దాక్కొన్న వారి వ్యక్తిత్వంలో స్వయంగా ఉంటాడు కాబట్టి, ఎవరూ అతనికి కనపడకుండా దాక్కోలేరు." (*Fusoos al Hikam*, vol.1, p. 77 ) అతడి సిద్ధాంతం పేరు **'వహదతుల్ వజూద్'** అంటే ఉనికిలోని ఏకత్వం. సూఫీ వర్గాల్లో ఇది బాగా ప్రసిద్ధి చెందినది.

# ఎందుకు ?

కొందరు ప్రాచీన మానవులలో దేవుడే మానవుడిగా మారినాడని లేదా దేవుడు మరియు మానవుడు ఒక్కరే, ఇరువురిలో ఎటువంటి తేడాలు లేవనే నమ్మకానికి దారితీసిన కారణాలేమిటి? ఉనికిలో లేని దాని నుండి అంటే శూన్యం నుండి విశ్వలోకాన్ని దేవుడు ఎలా సృష్టించాడనే విషయం అర్థం చేసుకోలేని మానవుడి అసమర్థత, అశక్తతే దీనికి ముఖ్యకారణం. అందుబాటులోని వాటి నుండి ఎలాగైతే మానవుడు తనకు తోచిన వస్తువులను తయారు చేసుకుంటున్నాడో, దేవుడు కూడా అలాగే చేస్తున్నాడని అంటే దేవుడు కూడా తమలాగే చేస్తున్నాడని వారు భావించారు. లోకంలో ఉన్న ముడిపదార్థాలలో అవసరమైన మార్పులు చేసి, రకరకాల పనులు చేయగలిగే వేరే స్థితి, ఆకారం లేక రూపం కలిగి ఉన్న ఇతర వస్తువులను మానవులు తయారు చేస్తున్నారు.

ఉదాహరణకు కొయ్యతో చేసిన మేజా బల్ల ఒకప్పుడు ఏదో ఒక అడవిలోని ఏదో ఒక చెట్టు. అలాగే దాని మేకులు మరియు మరమేకులు ఒకప్పుడు ఇతర లోకాలలో నుండి భూలోకం పైకి పంపబడి, క్రమంగా అట్టడుగు పొరలలో నిక్షిప్తమైన ఇనుపలోహం. మానవుడు చెట్టును నరికివేసి, దాని నుండి వచ్చిన కలపను చదునైన మేజా పై భాగంగాను మరియు బలమైన కాళ్ళుగాను మలచినాడు. ఇనుప గనులను త్రవ్వి, ముడి ఇనుమును

కరిగించి, తగిన ఆకారాలలో ప్రవహింపజేసి మేకులను మరియు మర మేకులను ఉత్పత్తి చేస్తున్నాడు. ఆ తర్వాత వేర్వేరు భాగాలను జతచేసి అనేక విధాలుగా ఉపయోగపడే మేజాబల్లను తయారు చేస్తున్నాడు.

అలాగే ప్రస్తుతం ప్రజలు కూర్చుంటున్న ప్లాస్టిక్ కుర్చీలు, భూమి అట్టడుగు పొరలలో నిల్వున్న ద్రవ రూపంలోని ఆయిలు. ఎవరైనా ప్రజలు కుర్చీలపై కూర్చోవటాన్ని అయిల్ పై కూర్చున్నట్లుగా ఊహించలేరు కదా! మానవుడు తన శక్తియుక్తులతో ఆయిల్ లోని రసాయనిక మూలకాలను సరైన పాళ్ళలో వాడి ఏదోవిధంగా ప్లాస్టిక్ ఉత్పత్తి చేశాడు, దాని ద్వారా మానవులు కూర్చోవటానికి కుర్చీలు తయారైనవి. ముందు నుండి ఏవైతే ఉనికిలో ఉన్నాయో వాటి లక్షణాలను కేవలం మార్చటం మరియు రూపాంతరం చేయటం వరకే మానవుడి క్రియాశీలక శక్తి పనికి వస్తున్నది. అంతేగాని వారు చెట్లను సృష్టించనూ లేదు మరియు ఆయిల్ ను ఉత్పత్తి చేయనూ లేదు. వారు ఎప్పుడైతే ఆయిల్ ఉత్పత్తి మీద చర్చలు జరుపుతున్నామని అంటున్నారో, నిజానికి అవి మూల ద్రవాల నుండి ఆయిల్ ను వేరు చేయటం పై జరుపుతున్న చర్చలు మాత్రమే. కొన్ని మిలియన్ల సంవత్సరము లకు పూర్వమే భూగర్భ ప్రక్రియల ద్వారా ఆయిల్ సృష్టింప బడినది. మానవుడు కేవలం భూమినుండి దానిని బయటికి తీసి, శుద్ధిచేస్తున్నాడు. అంతేగాని స్వయంగా ఆయిల్ ను సృష్టించడం లేదు.

అదే విధంగా మానవుడు చెట్లను కూడా సృష్టించటం లేదు. వాటిని కేవలం నాటుతున్నాడే గాని వాటి విత్తనాలను మానవుడు సృష్టించ గలుగుతున్నాడా?

కాబట్టి తరచుగా మానవుడు తనలోని దేవుడి గురించిన అజ్ఞానం వలన, దేవుడు కూడా తనలాంటి వాడేనని సూత్రీకరించు కుంటున్నాడు. ఉదాహరణకు పాతనిబంధనలో ఇలా ఉన్నది "దేవుడు తన స్వంత ఆకారం సృష్టించుకున్న తర్వాత మానవుడిని సృష్టించినాడు, తన ఆకారంలో దేవుడు మనిషిని సృష్టించినాడు." హిందువులలో 'పురుస' అనే సృష్టికర్త, మానవరూపంలోని బ్రహ్మదేవుడు మరియు ఎలాగైతే మానవులు తన చుట్టుప్రక్కల మూలకాలకు రూపాంతరం చేసి తమకు కావలసిన వాటిని తయారు చేసుకుంటున్నారో, సృష్టికర్తయిన ఆ దేవుడు కూడా తప్పక అలాగే చేయవలెను. అంతేకాని దేవుడు తన ఆత్మ నుండి మానవాత్మను, శరార భాగాల నుండి మానవులను పుట్టించాడనటం ఎంతవరకు సత్యమైనది? హిందూ మత సిద్ధాంతం ప్రకారం బ్రహ్మ యొక్క మహాశక్తిమంతుడైన, వెయ్యి చేతులు మరియు వెయ్యి కళ్ళు కలిగిన సంతానమే 'పురుస'. అతడి నుండి తన స్త్రీత్వ ప్రతిరూపం మరియు సృష్టి ప్రక్రియలోని భాగస్వామి అయిన 'విరాజ్' జన్మించినది. దేవుడైన పురుస కూడా బలి సమర్పణ చేసుకున్నాడు మరియు విభజింపబడిన అతడి శరీరావయవాల నుండి నాలుగు సాంఘిక,

సంప్రదాయక కులాలు (వర్ణాలు) జన్మించాయి. (*Dictionary of World Religions*, p. 587). పురుషుని నోరే బ్రాహ్మణులని, అతడి భుజాలే క్షత్రియులని, అతడి తొడభాగమే వైశ్యులని, మరియు అతడి కాళ్ళే శూద్రులని పురుస వచనాలు ప్రకటిస్తున్నాయి. (*The New Encyclopedia Britannica*, vol. 20, p.552) దేవుడు శూన్యం నుండి విశ్వాన్ని సృష్టించగలడనే వాస్తవాన్ని జీర్ణం చేసుకోలేని హిందువుల అశక్తత దేవుడు విశ్వలోకాలను తనలో నుండి మరియు మానవుల్ని తన శరీరావయవాల నుండి సృష్టించాడనే నమ్మకాన్ని ఉనికి లోనికి తీసుకు వచ్చినది.

మానవులలో విషయ పరిగ్రహణం, విభిన్న సిద్ధాంతాలను అర్థం చేసుకునే ఆలోచనా శక్తి పరిమితమై ఉండటమే కాకుండా కొన్ని హద్దులకు కూడా లోబడి ఉన్నది. అంతులేని జ్ఞానాన్ని మనిషి పూర్తిగా గ్రహించలేడు మరియు అర్థం చేసుకోలేడు. శూన్యం నుండి సర్వలోకాలను తనే స్వయంగా సృష్టించాననే విషయాన్ని ఆదిమానవుడైన ఆదం (ఆయనపై శాంతి కలుగుగాక) కు సృష్టికర్త బోధించెను. ఎప్పుడైనా, దేనినైనా గాని సృష్టికర్త కేవలం 'అయిపో' అని ఆజ్ఞాపించగానే, అప్పటి వరకు విశ్వంలో లేనివి కూడా వెనువెంటనే ఉనికిలోకి వచ్చేస్తాయి. ఈ ప్రపంచం మరియు అందులోని భాగాలు సృష్టికర్త తనలో నుండి సృష్టించలేదు. అసలు విశ్వాన్ని సృష్టికర్త తనలో నుండే సృష్టించాడనే భావం సృష్టికర్త మహోన్నత్యాన్ని బలహీనపరుస్తుంది. చివరికి కేవలం ఉనికిలో

ఉన్న మూలకాలనే ఉపయోగిస్తూ విభిన్న వస్తువులు తయారు చేస్తున్న సామాన్య సృష్టిజీవుల స్థాయికి దిగజార్చుతుంది. ఎవరైతే ఇటువంటి అంధవిశ్వాసాలలో చిక్కుకుపోయి, వాటిని దృఢంగా నమ్ముతున్నారో, వారు సృష్టికర్త ఏకత్వాన్ని గ్రహించలేక పోతున్నారు. ఆ సృష్టికర్త ఏకైకుడు. అతడిని పోల్చినదేదీ మొత్తం సృష్టిలో లేనేలేదు. ఒకవేళ సృష్టికర్తే గనుక ఈ విశ్వాన్ని తనలో నుండి సృష్టించినట్లయితే, అతడు కూడా తాను సృష్టించిన జీవుల లాగే ఉండాలి గదా !

## దేవుడు మానవుడిగా మారినాడా ?

‘దేవుడే మానవుడిగా మారినాడా?’ అనే ముఖ్యమైన ప్రశ్న ఇంకా మిగిలి ఉన్నది. తార్కికంగా మాట్లాడితే దీనికి సమాధానం 'లేదు' అని వస్తుంది. ఎందుకంటే దేవుడు మానవుడిగా మారినాడనే సిద్ధాంతం 'దేవుడు' అనే పదం యొక్క మూల అర్థాన్నే వ్యతిరేకిస్తుంది. దేవుడు అన్ని పనులు చేయగల శక్తి గలవాడని, ఏది తలచుకుంటే అది చేయగలడని సామాన్య ప్రజలు అంటుంటారు.

క్రైస్తవుల బైబిల్ లో ఇలా తెలుపబడునది. *"..దేవుడి ద్వారా అన్ని పనులు సంభవమే"* (Mathew, 19: 26; Mark 10: 27, 14: 36).”

కేవలం ముస్లిం కోసమే కాకుండా, మొత్తం మానవజాతి కోసం పంపబడిన చివరి దివ్యగ్రంథమైన ఖుర్ఆన్ ఇలా ప్రకటిస్తున్నది. *"నిస్సందేహంగా ఆయన సమస్త విషయాలపై అదుపు, అధికారం కలిగిన సర్వలోక సమర్ధుడు, సర్వశక్తిమంతుడు"* దివ్యఖుర్ఆన్ అల్ బఖరా (ఆవు) 2:20

హిందూ మతంలో కూడా పైవాటిని పోలిన సందేశాలే ఉన్నాయి

దేవుడి గురించిన మూలసిద్ధాంతపు ముఖ్య ప్రకటనలో అన్ని ప్రధాన మతాల గ్రంథాలు, దేవుడి సర్వశక్తిత్వపు భావన అంటే ‘దేవుడే సర్వలోక శక్తిమంతుడు & అతడు అన్ని కార్యములు

పూర్తి చేయగల సమర్ధుడు' అనే విశ్వాసం కలిగి ఉన్నాయి. ఈ ముఖ్యవిశ్వాసాన్ని ఆచరణాత్మక దృష్టితో పరిశీలిస్తే, ముందుగా దేవుడి ప్రత్యేక లక్షణాలను గర్తించవలసిన, అర్థం చేసుకోవలసిన అవసరం స్పష్టంగా కనబడుతుంది.

దాదాపుగా అన్ని సమాజములు దేవుడిని ఆరంభం మరియు అంతం లేని అమరుడిగా అంగీకరిస్తాయి. దేవుడు తలుచుకుంటే ఏ పనైనా చేయగలడని మనలో చాలా మంది చెబుతుంటారు. మరి దేవుడు "**అన్ని పనులు**" చేయగల సర్వశక్తిమంతుడనే నమ్మకాన్ని ఆధారంగా చేసుకుని, చనిపోవటం అనేది అన్ని పనులలో ఒక పనే కాబట్టి, దేవుడు కూడా చనిపోతాడా? అని ప్రశ్నించినట్లయితే దానికి వచ్చే జవాబు ఏమిటి? చనిపోవటం అనేది "**అన్ని పనుల**" లోని ఒక పని కాబట్టి ఇక్కడ కూడా "దేవుడు తలుచుకుంటే చనిపోతాడు" అని ఎవరైనా అనగలరా? దేవుడు కూడా చనిపోతాడు అని సామాన్యంగా ఎవ్వరూ ఒప్పుకోరు. ఇక్కడే ఒక పెద్ద సమస్య మన ముందుకు వస్తున్నది - ఆరంభం మరియు అంతం లేని అమరుడిగా దేవుడిని నిర్వచించి మరల తను స్వయంగా తలుచుకుంటే చనిపోగలడని అంటే అంతమై పోగలడని భావించటం ఎంతవరకు సమంజసం? ఇంకో మాటలో చెప్పాలంటే, ఈ రెండు భావాలు ఒకదానినొకటి పరస్పరం వ్యతిరేకంగా ఉన్నాయి. కాబట్టి 'దేవుడు కూడా మరణించగలడా?' అనేది **కేవలం ఒక అర్థం లేని ప్రశ్న** అని స్పష్టమౌతున్నది.

అలాగే *దేవుడు జన్మించగలడా?* అనేది కూడా **కేవలం అర్థం లేని తెలివితక్కువ ప్రశ్న.** ఎందుకంటే దేవుడు అమరుడు (శాశ్వత మైనవాడు) అంటే ఆరంభం లేనివాడు అని ముందుగానే నిర్వచించ బడినది. జన్మించటమంటే ఆరంభం ఉన్నట్లే కదా అంటే ఉనికిలో లేని స్థితి నుండి ఉనికి లోనికి రావటం అన్నమాట.

ఇదే విధంగా '*దేవుడు తను కూడా పైకెత్త లేనంతటి బరువైన బండరాయిని సృష్టించగలడా?*' అని నాస్తిక తత్వశాస్త్రవేత్తలు అస్తికులను ప్రశ్నించి ఆనందిస్తుంటారు. ఒకవేళ అస్తికులు '**అవును**' అని జవాబిస్తే వెంటనే వారు *దేవుడు* తనకంటే ఉన్నతమైన దానిని సృష్టించగలడని ఒప్పుకుంటున్నారని అంటారు. ఒకవేళ '**లేదు**' అని జవాబిస్తే దేవుడు అన్ని పనులు చేయలేడని ఒప్పుకుంటున్నారని అంటారు. కాని, **దేవుడు అన్ని పనులు చేయగలడు** అనే వాక్యంలోని ***అన్ని పనులు*** అనే పదాలు అసందర్భమైన మాటలకు, చేతలకు అనువర్తించవని తెలుసుకోవలెను. అవి దేవుడి ప్రత్యేక దివ్యమైన లక్షణాలను ఖండించే పనులకు వర్తించవు. అంటే సర్వశక్తిమంతుడైన అత్యున్నత స్థానం నుండి మామూలు స్థాయికి దిగజార్చే మరిచిపోటం, నిద్రపోవటం, పశ్చాత్తాపపడటం, ఎదగటం, తినడం మొదలైన పనులు దేవుడికే మాత్రం వర్తించవు. బదులుగా **అన్ని పనులు** అనే పదాలు కేవలం దేవుడికి శోభించే పనులకు మాత్రమే వర్తిస్తాయని గ్రహించాలి. ఈ భావమే దేవుడు అన్ని

పనులు చేయగల సర్వలోక శక్తిమంతుడు అనే వాక్యానికి సరైన అర్థాన్నిస్తుంది. ఈ పదాలను స్వంత తెలివి ఉపయోగించి అర్థం చేసుకోవటానికి ప్రయత్నించటం కేవలం అవివేకం మాత్రమే. దీనికోసం సరైన అర్హత తప్పనిసరిగా ఉండవలెను.

**దేవుడే మానవుడిగా అవతారమెత్తాడనే సిద్ధాంతం** కూడా ఒక విధమైన మూఢత్వమే. సృష్టికర్తే సృష్టిగా మారటమనేది అసంభవం కాబట్టి మానవ గుణాలను చేపట్టడం దేవుడి స్వభావంలో ఇమడదు. సృష్టికర్త నిరంతరం చేస్తున్న సృజనాత్మక చర్యల ఫలితమే ఈ సృష్టి. అంటే తనకు తగిన స్థాయిలో దేవుడు చేస్తున్న సృష్టికార్యాల ఫలితమే ఈ విశాలమైన విశ్వలోకం అన్నమాట. ఒకవేళ సృష్టికర్తే తన సృష్టిగా మారినట్లయితే, సృష్టికర్త స్వయంగా తనను తాను సృష్టించుకున్నాడని అర్థం అవుతుంది. వాస్తవానికిది కేవలం ఒక అంధవిశ్వాసం మాత్రమే. సృష్టింపబడటం అంటే ఉనికిలో అంతకు ముందు లేనిదై ఉండాలి. కాబట్టి సృష్టికర్త అయిన దేవుడే స్వయంగా ఉనికిలో లేనప్పుడు వేరేవాటిని అతడెలా సృష్టించగలడు? అంతేకాకుండా దేవుడు సృష్టింపబడిన వాడని అనుకుంటే, దేవుడికి కూడా ఆరంభం ఉందనే విషయాన్ని అంగీకరించ వలసి ఉంటుంది. ఇంకా ఇది దేవుడు అమరుడు (శాశ్వతమైనవాడు) అనే సిద్ధాంతాన్ని కూడా ఖండిస్తున్నది. కాబట్టి పై పదాల మధ్య పరస్పర వ్యతిరేకత చాలా స్పష్టంగా కనబడుతున్నది, నిజానికిది కేవలం ఒక తిరస్కార

యోగ్యమైన అసత్యపు భావన మాత్రమే. అంటే బుద్ధీజ్ఞానం ఉన్న ప్రతి వివేకవంతుడూ తిరస్కరించవలసిన విషయమిది. ఇంకా ఈ భావన - దేవుడు సృష్టింపబడలేదు, దేవుడికి వేరే సృష్టికర్త అవసరం లేదు మరియు ఆ ఏకైక దేవుడు ఒక్కడే సర్వలోక సృష్టికర్త అనే మౌలిక సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నది. నిర్వచనం ప్రకారం సృష్టికర్త లేకుండా సృష్టి ఉనికి లోనికి రాదు. ఏ వస్తువైనా లేదా ప్రాణి అయినా తనకు తానుగా సృష్టించు కోజాలదు మరియు ఉనికి లోనికి స్వయంగా రాలేదు. వివిధ వస్తువులను, ప్రాణులను సృష్టించడానికి మరియు సృష్టింపబడిన వాటిని ఉనికి లోనికి తీసుకు రావటానికి ఒక సృష్టికర్త తప్పనిసరిగా ఉండవలసిన అవసరమున్నది. దేవుడే స్వయంగా సృష్టికర్త కాబట్టి ఇంకా వేరే సృష్టికర్త ఉండటమనేది పూర్తిగా అసంభవమైన విషయం.

# మానవుడు దేవుడిగా మారగలడా?

మానవుడు పరిమిత హద్దులలో జీవించే ఒక అల్పమైన జీవి (అంటే సృష్టి). ప్రతి మానవుడు శిశువుగా జన్మిస్తాడు. తన జీవితకాలం పూర్తవగానే చనిపోతాడు. ఈ గుణాలు దేవుడి అత్యున్నతమైన లక్షణాలు కాజాలవు. కారణం ఇవి దేవుడిని తన సృష్టితో సరిసమానంగా నిలబెడతాయి. కాబట్టి దేవుడు ముమ్మాటికీ మానవుడిగా మారడు మరియు మారలేడు. అలాగే మానవుడు కూడా దేవుడిగా మారలేడు. సృష్టింపబడినదేదీ స్వయంగా తనకు తానే సృష్టికర్త కాజాలదు. సృష్టింపబడినది ఏదైనా సరే ఒకానొక సమయంలో అసలు ఉనికిలోనే లేనిదై ఉంటుంది. అది ఎల్లప్పుడు శాశ్వతంగా ఉండే సృష్టికర్త యొక్క సృష్టికార్యం వలన ఉనికి లోనికి వచ్చినది. ఒకప్పుడు ఏదైతే ఉనికిలో లేదో అది తనకు తానుగా ఎప్పటికీ ఉనికి లోనికి తీసుకు రాజాలదు.

మానవాత్మ లేక అంతరాత్మ దివ్యమైనదనే మరో సమాంతర సిద్ధాంతనేది, మానవుడే దేవుడిగా మారగలడనటాన్ని సమర్థించే ఒక భావన మాత్రమే. ఇటువంటి తత్వమే గ్రీకు, క్రైస్తవ, ముస్లిం మిస్టిసిశమ్ (రహస్య ఉపదేశాల ద్వారా పరమాత్మ తత్వాన్ని, సృష్టి రహస్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం) లకు మరియు హిందూత్వానికి పునాదివేసినది. ఇంకా ఇది అంతటితో ఆగక,

మానవులందరితో పాటు సృష్టిలోని మిగిలిన జీవరాశులన్నింటికీ దైవత్వాన్ని విస్తరింపచేసినది. విశ్వచరిత్రలోని ఒకానొక సమయంలో దేవుడి చిన్న చిన్న ముక్కలను భౌతికపదార్థాలు చుట్టుకుని, వాటిని ఈ భూప్రపంచంలోనే ఉండేటట్లు నిర్బంధించాయనే పూర్వ సిద్ధాంతం నుండి ఆ భావన ప్రారంభమైనది. అంటే హద్దులున్న పరిమితమైన దానిలో, హద్దులు లేని అపరిమితమైన, అఖండమైన శక్తి ఇమడ్చబడినది. ఈ అంధవిశ్వాసము దేవుడికి నికృష్టమైన దుష్టలక్షణాలను ఆపాదిస్తుంది. చివరికి మంచి - చెడుల వ్యవస్థనే తుడిచివేస్తుంది. ఎప్పుడైతే మానవాత్మ చెడుపని చేయాలని తలుస్తుందో, దేవుడి అనుమతితో దానిని పూర్తి చేస్తుందో, ఆ పని పరమ పాపిష్టిది మరియు కఠిన శిక్షార్హమైనది.

ఇటువంటి భావనలకు సహాయంగా కర్మసిద్ధాంతం కనిపెట్టబడినది. ఏదైతే నశించి పోతుందో అది మరల తిరిగి వస్తుంది. భరించలేని బాధలు పూర్వ జన్మలోని పాపిష్టి పనుల ఫలితమని కర్మసిద్ధాంతం ప్రకటిస్తున్నది. దేవుడు తన శరీరం నుండి మానవుడిని సృష్టించి, తన పరమాత్మ నుండి ఒక చిన్నభాగాన్ని (మానవాత్మను) మనిషి శరీరంలోనికి ప్రవేశింపచేస్తాడని హిందూ ధర్మ సిద్ధాంతం తెలియ జేస్తున్నది. కాబట్టి ఆత్మతో సహా మానవ శరీరభాగాలన్నీ మంచి చెడుల సంపూర్ణజ్ఞానం ఉన్న ఆ పవిత్రమైన దేవుడి శరీరభాగాలే కదా! అటువంటి పవిత్రమైన పరమాత్మ నుండి సృష్టింపబడిన మానవాత్మకు పాపిష్టి పనులు

చేయాలనే తలంపులు ఎలా వస్తాయి? ఇంకా అత్యంత పవిత్రమైన దేవుడి శరీరభాగాల నుండి సృష్టింపబడిన మానవ శరీరభాగాలు కూడా పాపిష్టి పనులు ఎలా చేస్తాయి?

చివరిగా దేవుడు మానవశరీర రూపంలో తన భాగాలు చేసిన పాపిష్టి పనులకు స్వయంగా తన భాగాలనే శిక్షించుకుంటాడనేది ఎంత వరకు వాస్తవం? అయినప్పటికీ ఒకవేళ మానవాత్మలు దేవుడి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా, స్వంత ఇష్టాయిష్టాలు కలిగి, స్వతంత్రంగా ఉంటాయి అనుకున్నట్లైతే, ఆ మానవాత్మలు పరమాత్మ నుండి వేరుచేయబడిన భాగాలు కాజాలవు. ఎందుకంటే మానవాత్మలు పరమాత్మ నుండి వేరు చేయబడిన భాగాలే అయినట్లయితే, అవి పరమాత్మ ఇష్టానుసారం జీవించాలి గాని, స్వంత ఇష్టానుసారం ఎలా జీవిస్తాయి? ఈ విధంగా స్వతంత్రంగా జీవిస్తున్న ప్రతి ఆత్మ ఒక స్వయంగా పరమాత్మ అవుతుంది మరియు ప్రతి మానవుడూ స్వయంగా ఒక దేవుడు అవుతాడు. ఇది సహజత్వానికి వ్యతిరేకమని తెలియటం లేదా?

## దేవుడికి కుమారుడున్నాడా ?

దేవుడు మానవుడిగా మారలేదనుకుంటే, మరి దేవుడికి కుమారుడున్నాడా? అనే ఇంకో ప్రశ్న ఉదయిస్తుంది. ఏపనైనా చేయగల సమర్థుడు అవటం వలన, దేవుడికి స్వయంగా కుమారుడిని కలిగి ఉండే శక్తి కూడా ఉంటుందేమో!. ఇటువంటి ఆలోచన దేవుడి ఔన్నత్యాన్ని, అతడి సృష్టి యొక్క సామాన్య సృష్టిస్థాయికి దిగజార్చుతున్నది. ప్రాణులు తమలాంటి చిన్న పిల్లలకు జన్మ నిచ్చి, వాటి పెరుగుదలకు తోడ్పడతాయి, ఇంకా కొంత వయస్సు వచ్చిన తర్వాత ఆ పిల్లలే మరల వేరే పిల్లల్నికంటాయి. తద్వారా పునరుత్పత్తి వ్యవస్థను స్థాపించి తరతరాలుగా సంతానోత్పత్తి జరిగే విధానాన్ని స్థాపిస్తున్నాయి. కుక్కలకు కుక్కకూనలు, పిల్లులకు పిల్లికూనలు, ఆవులకు పెయ్యిదూడలు, మానవులకు శిశువులు జన్మిస్తున్నాయి. మరి దేవుడికి జన్మిస్తున్నదేమిటి? బుల్లిదేవుడా? మరి దేవుళ్ళు తప్పనిసరిగా వేరే దేవుళ్ళకు జన్మనివ్వాలి కదా! అయితే దేవుడికి కుమారుడు పుట్టడానికి మరో జంట దేవుడు అతడికి భాగస్వామి కావాలి కదా! ఇంకా దేవుడికి కుమారుడు ఉండటం అనేది అతడి అత్యున్నత స్థాయిని దిగజార్చుతున్నది. ఒంటరిగా తనే తన ఇష్టానుసారం సృష్టిస్తున్న సృష్టికి సరిసమానంగా

దేవుడిని నిలబెడుతున్నది. కాబట్టి దేవుడికి కుమారుడు ఉండటం అనేది నూటికి నూరు పాళ్ళు అసంభవమైన విషయం.

ఒక్క దేవుడు తప్ప, సృష్టిలోని ప్రతిదీ ఆ దేవుడి ఆజ్ఞల ద్వారా ఉనికిలోనికి వచ్చినదే. దేవుడు సృష్టిగా మారలేదు. అంతే కాకుండా దేవుడిలోని ఏభాగమూ సృష్టిగా మారలేదు. కాబట్టి దేవుడు అతడే సృష్టిస్తున్న సృష్టిగా ఎన్నడూ మారడు మరియు దేవుడు తనలో నుండి సృష్టికి ఎన్నడూ జన్మనివ్వడు. దేవుడు ఎప్పటికీ దేవుడు మాత్రమే. అతడు స్వయంగా సర్వలోకసృష్టికర్త. మానవుడు మరియు విశ్వప్రపంచలోని ప్రతిదీ కేవలం ఆ దేవుడి సృష్టి మాత్రమే. శూన్యం నుండి సృష్టి ఏవిధంగా మొదలైనది అనే విషయం మానవులు గ్రహించలేరు, అది వారి పరిమిత ఊహాశక్తికి మించినది. ఖచ్చితంగా సృష్టిలోని ఎవరి ఊహలకూ అందని పద్ధతిలో దేవుడు తనదైన శైలిలో సృష్టిని ఉనికిలోనికి తెచ్చాడు మరియు ఇంకా తెస్తున్నాడు. కేవలం ఆ ఏకైక దేవుడు మాత్రమే శూన్యం నుండి అన్నింటినీ సృష్టించగల శక్తిమంతుడు. సృష్టి మొత్తంలో ఎవరికీ లేని ఇటువంటి మహత్తరశక్తి దేవుడి శుభ లక్షణాలలోని ఒక ప్రత్యేక లక్షణం. దేవుడి సృష్టి విధానం పూర్తిగా భిన్నమైనది. ఇంకా మానవుల మేథస్సులన్నీ కలిసి తమకు అందుబాటులో ఉన్నటు వంటి కల్పిత దేవుళ్ళ శక్తియుక్తులన్నీ ఉపయోగించి ఒక చిన్న ఈగను కూడా సృష్టించలేవు. ఇదే విషయాన్ని దివ్యఖుర్ఆన్ ఇలా ప్రకటిస్తున్నది -

"మానవులారా ! ఒక ఉదాహరణ ఇవ్వబడుతోంది. దానిని శ్రద్ధగా వినండి. అల్లాహ్ ను కాదని ఏ దేవుళ్ళను వేడుకుంటున్నారో వారందరూ కలసి సమైక్యంగా ఒక్క ఈగను సృష్టించదలచినా, అలా చేయలేరు. అంతేకాదు, ఒకవేళ ఈగ వారినుండి ఏదైనా వస్తువును లాక్కుపోయినా, వారు దానిని విడిపించలేరు. సహాయాన్ని అర్థించే వారూ బలహీనులే, సహాయం కోసం అర్థింపబడేవారూ బలహీనలే. అల్లాహ్ గొప్పతనాన్నే వారు గుర్తించవలసినవిధంగా గుర్తించలేదు. నిజానికి అల్లాహ్ మాత్రమే శక్తిమంతుడు, గౌరవనీయుడూను." దివ్యఖుర్ఆన్ 22: 73-74

భూలోకానికి పంపబడిన ప్రతి ఒక్క దైవప్రవక్తల అంటే అబ్రహాం, మోజెస్, జీసస్, ముహమ్మద్ ఇంకా అన్ని కాలాలలోను, అన్ని ప్రాంతాలలోను పంపబడిన మొత్తం దైవప్రవక్తల సందేశాలలోని సారాంశమిదే. (అల్లాహ్ వారందరిపై శాంతి మరియు దయ చూపుగాక). నేడు ఈ సత్యసందేశం కేవలం దివ్యఖుర్ఆన్ లో మాత్రమే అసలైన అవతరించిన రూపంలో మిగిలి ఉన్నది. దీనిని దివ్యఖుర్ఆన్ చాలా స్పష్టంగా మరియు దృఢంగా ప్రకటిస్తున్నది. కారణం అవతరించినప్పటి నుండి అంటే 14 శతాబ్దాల నుండి నేటివరకు ఎటువంటి మార్పులు చేర్పులు లేకుండా యధాతదంగా అసలైన రూపంలో, అవతరణ భాషలో సజీవంగా ఉండగలిగిన ఏకైక దివ్యగ్రంథం కేవలం ఖుర్ఆన్ మాత్రమే. తనను ఎవరైతే తన సృష్టితో పోల్చుతున్నారో వారికోసం సృష్టికర్త ఇలా ప్రకటిస్తున్నాడు

- "ఆయనను పోలిన వస్తువు ఏదీ సృష్టిలో లేనే లేదు" ఖుర్ఆన్ షూరా (సంప్రదింపులు) 42:11

ఎవరైతే తనకు కుమారుడున్నాడని అంటున్నారో వారికోసం దేవుడు దివ్యఖుర్ఆన్ లో ఇలా ప్రకటిస్తున్నాడు - "ఎవరినైనా కుమారునిగా చేసుకోవటమనేది కరుణామయుడి ఔన్నత్యానికి తగినది కాదు" దివ్యఖుర్ఆన్ - మర్యం అధ్యాయం 19:92

ఇంకా ఎవరైతే దేవుడు విశ్వలోకాన్ని తన శరీరభాగాలలో నుండి సృష్టించాడంటున్నారో వారికోసం సృష్టికర్త ఇలా ప్రకటిస్తున్నాడు - "ఆయన ఏదైనా చేయదలచుకున్నప్పుడు, దాన్ని కేవలం **అయిపో** అని మాత్రమే ఆజ్ఞాపిస్తాడు. అంతే అది అయిపోతుంది" దివ్యఖుర్ఆన్ యాసీన్అధ్యాయము 36:82

బహుదైవారాధకులను ఉద్దేశించి దివ్యఖుర్ఆన్ లో సృష్టికర్త ఇలా ప్రకటిస్తున్నాడు - "....మరియు మరొక దేవుడెవ్వరూ ఆయనతో పాటు లేడు. ఒకవేళ అలా అయితే, ప్రతి దేవుడు తన సృష్టిని తీసుకుని వేరుపడిపోయేవాడు......" దివ్యఖుర్ఆన్ - అల్ మూమినూన్ (విశ్వసించినవారు) అధ్యాయము 23:91

సృష్టికర్త నాస్తికులను ఇలా ప్రశ్నిస్తున్నాడు - *"వారు సృష్టికర్త లేకుండా తమంతట తామే పుట్టారా? లేక వారు తమకు తామే సృష్టికర్తలా?" దివ్యఖుర్ఆన్ అత్ తూర్ (తూర్ పర్వతం) 52:35*

దైవప్రవక్త జీసస్ మరియు వారి తల్లి మర్యం (వారిపై శాంతి కలుగుగాక) ల మానవత్వాన్ని తేటతెల్లపరిచే విధంగా అత్యంత సులభమైన పదాలలో దేవుడు ఇలా ప్రకటించాడు - "*వారు ఉభయులూ భోజనం చేసేవారు*" దివ్యఖుర్ఆన్ - అల్ మాయిద (వడ్డించిన విస్తరి) అధ్యాయము 5:75

దేవుడు మానవుడిగా మారలేదనే సిద్ధాంతం ప్రతి మానవుడు గ్రహించ వలసిన అత్యంత ముఖ్యమైన విషయం. ఎందుకంటే ఇస్లాం ధర్మానికి మరియు ప్రస్తుత ప్రపంచంలో ఉన్న మిగిలిన మతాలన్నింటికీ మధ్య ఉన్న తేడాకు పునాది వంటిదీ సిద్ధాంతం. ఇస్లాంలో తప్ప మిగిలిన మతాలన్నింటిలోను దేవుడి గురించిన భావనలు తికమక పెట్టేవిగా ఉన్నాయి.

ఇక్కడ అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన విషయమేమిటంటే దేవుడు మానవుడిగా మారలేదు. దేవుడు ముమ్మాటికీ ఒక్కడే. అతడి ఏకత్వంలో ఎవరికీ భాగస్వామ్యం లేదు. కేవలం అతడు మాత్రమే తన సృష్టితో ఆరాధింపబడటానికి యోగ్యుడు. మానవుడే దేవుడని లేదా మానవుడు కూడా దేవుడిగా మారగలడని నమ్మి మరియు అటువంటి మానవుడినే ఆరాధించటం అనేది భూలోకంలో మానవుడు చేయగలిగే ఘోరాతి ఘోరమైన పాపిష్టి పని మరియు దుష్టచర్య. **ముక్తిమార్గానికి పునాది వంటి ఈ** విషయాన్ని అర్థం చేసుకోవటం చాలా అవసరం. దీన్ని అర్థం

చేసుకోకుండా మోక్షం పొందలేరు. కాని మోక్షం పొందటానికి కేవలం ఇది మాత్రమే సరిపోదు. నిజమైన , సరైన విశ్వాసాన్ని ఆచరణలోనికి తీసుకు రావాలి. కేవలం ప్రపంచ జ్ఞానపరిధిలోనే ఉండిపోయినట్లయితే అదే అంతిమ విశ్వాసముగా మారిపోయే ప్రమాదము ఉన్నది. ఏ మానవుడైనా గాని సరైన విశ్వాసం ఆధారంగా ఉత్తమమైన జీవితం గడుపుతూ ముక్తి పొందటానికి ప్రయత్నించాలి. నిజమైన దేవుడెవరు? దేవుడు ఏనాడూ మానవుడిగా మారలేదు మరియు ఎప్పటికీ అలా మారడు అనే మాటలోని సత్యాన్వేషణతోనే ముక్తిమార్గపు ప్రయాణం మొదలగును

**ఓ అల్లాహ్! మాకు ఋజుమార్గం చూపించు - నీవు అనుగ్రహించినవారూ, నీ ఆగ్రహానికి గురికానివారూ, మార్గభ్రష్టులు కానివారూ అనుసరించిన మార్గం** దివ్యఖుర్ఆన్ 1 : 6-7

## Bibliography


*Colliers Encyclopedia*.
Crim,Keith.The *Perennial Dictionary of World Religions.*
San Francisco:Harper & Row,1989
Ghazzaalee, Aboo Haamid, *Ihyaa 'Uloom adDeen*.
Beirut: Daar alKutub alArabiyyah.
Ibn'Arabee.*AlFutoohaat alMakkiyyah*.
Cairo: alHalabee Press,n.d.
Ibn'Arabee. *FusoosalHikam*.
Beirut:Daar alKitaab al'Arabee,1946.
Reese, W.L. *Dictionary of Philosophy and Religion*.
New Jersey: Humanities Press, 1980.
*The New Encyclopedia Britannica*.
Chicago: Encyclopedia Britannica Inc., 15th ed., 1991.